REGD. NO. 40A | విడి ప్రతి 0-2-0 | 20-7-56 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 28 : మేనేజింగుఎడిటర్ : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 29

## కర్నూలు

### వార్తలు : విశేషాలు

- విశాలాంధ్ర నిర్మాణం విషయంలో తుది సంప్రతింపులు ఢిల్లీలో జరుగుతున్నవి. ఆంధ్ర, తెలంగాణా ప్రతినిధులు పాల్గొంటున్నారు. తెలంగాణా రక్షణల విషయం ప్రస్తావనకొచ్చింది. ఈ సమావేశమే ఈ విషయంలో తుదిదిగా వుండవచ్చు.
- రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లులో విశాలాంధ్రకు సంబంధించి, సెలక్టుకమిటీచేసిన మార్పులు: (1) ఈ రాష్ట్రంపేరు 'ఆంధ్ర' అని వుండవలెను. (2) లెజిస్లేటివ్ కౌన్సిలు వుండవలెనా లేదా అనేది కొత్తరాష్ట్ర శాసనసభ తేల్చవలెను. (3) హైకోర్టు హైదరాబాదులో వుండవలెను (4) ఆంధ్రశాసన సభ్యుల పదవీకాలం 1962వరకు పొడిగించవలెను. (5) స్పీకరు, డిప్యూటీస్పీకరుఎన్నిక క్రొత్తగా జరుపవలెను
- విశాలాంధ్ర అవతరణ అనంతరం రాష్ట్రకాంగ్రెసుసంఘాలు ఒకటి వుండవలెనా? లేక రెండా? అనే విషయం ఇంకా చర్చలో వున్నది. రెండింటికి కాంగ్రెస్ అగ్రనాయకులుగూడా వ్యతిరేకం. అల్లూరువారు మాత్రం ప్రత్యేక రాష్ట్రకాంగ్రెసు సంఘానికి సమ్మతిస్తు తెలంగాణా వారికి వ్రాతమూలకమైన హామీ యిచ్చారట. ఈ విషయమూ ఢిల్లీలో తేలబోతున్నది.
- హైదరాబాద్‌లో విశాలాంధ్ర భవన నిర్మాణానికి కోరిన కోటి రూపాయలఋణంలో, కేంద్రం అప్పుడే 75 లక్షలు మంజూరు చేసింది.
- జులై 1 తేదినుండి ఎ స్టేట్ గ్రామోద్యోగులకుగూడా సర్కారు వారితో సమానంగా జీతాలు పెంచబడినవి. దీని మూలంగా ప్రభుత్వానికి 11 లక్షల 75 వేలు అధికవ్యయమట.
- ఆంధ్రశాసనసభ మూడవ సమావేశం ఆగస్టు 8తేది ప్రారంభం కాబోతున్నది.

# ★ కౌలుదార్ల రక్షణ ఆర్డినెన్సు ★

## మూజుమానీ కౌళ్ళ విషయంలో సందేహాలు

### — ఆర్డినెన్సులోని ముఖ్య సూత్రములు —

భూస్వాములు, తమ భూములనుండి సాగుచేస్తున్న కౌలుదారులను వెళ్లగొట్టకుండా రక్షణయిస్తూ ఆంధ్ర రాష్ట్రప్రభుత్వం ఆర్డినెన్సును ప్రకటించింది. ఈ ఆర్డినెన్సు జులై 10 తేదినుంచీ అమలులోకివచ్చింది. ఈ ఆర్డినెన్సు ముఖ్యసూత్రాలను దిగువయిస్తున్నాం.

1. కౌలుదారు అనేపదాన్ని నిర్వచిస్తూ, ఇతరుల భూమిని స్వయంగా కాని, తన కుటుంబ సభ్యుల సహాయంతో గాని, తన పెత్తనంక్రింద వున్న పనివారిద్వారా - సాగుచేస్తున్నవారిని కౌలుదార్లు అన్నారు.

2. కౌలుపత్రంవున్నా లేక మూజమానీకౌలు అయినాకూడా ఈ ఆర్డినెన్సుక్రింద రక్షణ లభిస్తుంది.

3. అయితే 1954 సం॥ ఆంధ్రఇనాం కౌలుదార్లరక్షణ చట్టంక్రిందకు వచ్చేకౌలుదార్లకు యీ రక్షణచట్టం వర్తించదు.

4. ఈఆర్డినెన్సు అమలులోకివచ్చినతర్వాత [illegible] స్తున్నా, భూమిమీద స్వంతదారులహక్కును ధిక్కరించినప్పుడూ, గడువులోగా మక్తా చెల్లించకపోయినప్పుడుమాత్రం కౌలుదార్లను తొలగించేందుకు భూస్వాములకు హక్కు కలదు.

8. ఈ ఆర్డినెన్సును అమలు జరిపేందుకు రివిన్యూడివిజనల్ ఆఫీసర్లకు సర్వాధికారాలివ్వబడ్డాయి. వారి నిర్ణయాలపై అప్పీళ్లను విచారించేందుకు సివిల్ కోర్టులకు ఎట్టిఅధికారం లేదు.

9. కౌలుదారును భూమినుండి తొలగించాలంటే కారణాలతోసహా భూస్వామి రివెన్యూ డివిజనల్ ఆఫీసర్‌కు దరఖాస్తు పెట్టుకోవాలి. ఆయన కౌలుదారునుండి సంజాయిషీ తీసుకొని తీర్పుయిస్తారు. దానికి అప్పీలు లేదు. ఆయన తీర్పును అమలు జరగకుండా ఇంజెక్షన్ ఇవ్వడానికి ఏ కోర్టుకూ అధికారం లేదు.

★

విశాలాంధ్ర గవర్నరు?



విశాలాంధ్ర ప్రథమ గవర్నరుగా కేంద్ర ఆరోగ్యమంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృత కౌర్ నియమింపబడవచ్చునని వూహిస్తున్నారు.

అధిక సూచనలు కౌలుదారుకు అన్యాయం చేస్తున్నాయి...1948 నుండి తొలగించబడిన

# ఆర్డినెన్సు: వివిధ రాజకీయపార్టీల అభిప్రాయాలు

కౌలుదార్లను వారు సాగుచేస్తున్న భూముల నుండి తొలగించడం నిషేధించబడింది. భూస్వాములు సివిల్ కోర్టులలో దావాలువేసి డిక్రీలుపొంది కౌలుదార్లను భూమినుండి తొలగించడానికి వీలులేదు.

5. అయితే 1956 జనవరి 1 తేదికి ముందు కౌలుదార్లను తొలగించేందుకు దావాలువేసియుంటే అట్టికేసులకు ఈ ఆర్డినెన్సు వర్తించదు.

6. ఆర్డినెన్సుప్రకటించిన నెలరోజులలోగా- అంటే ఆగస్టు 10 తేదిలోగా, పాతబకాయీలను చెల్లించడానికి కౌలుదార్లకు గడువు యివ్వబడింది. మక్తాపుచ్చుకోకుండా కౌలుదారు బకాయిపెట్టడానికిసాకుపెట్టి భూస్వాములు కౌలుదారులను భూములనుండి తొలగించే ప్రయత్నం చేయవచ్చు. ఆ ప్రమాదాన్ని తొలగించేందుకు కౌలుబకాయిని కౌలుదార్లు కోర్టులద్వారా చెల్లించే పద్ధతి [illegible] యీ ఆర్డినెన్సు కల్పించింది.

7. కానికొన్ని సందర్భాలలో కౌలుదారుకు యీ ఆర్డినెన్సురక్షణ కల్పించలేదు. కౌలు యివ్వక బకాయిపెట్టినప్పుడూ, భూములకు నష్టంకలిగించినపుడూ, అంటే వ్యవసాయానికి గాక యితరత్రా ఆ భూమిని ఉపయోగి

### వివిధాభిప్రాయాలు

#### కమ్యూనిస్టు పార్టీ

"మూజుమానీ కవులుదార్లనుకూడా యీ ఆర్డినెన్సు వర్తిస్తుందన్నారు. సరే కానున్నది. అయితే ఫలానా భూమిని తాను కౌలుకు చేస్తున్నానని కౌలుదారు రుజువుచేసుకోవాలా లేక రుజువు భారం భూస్వామిమీద వుంటుందా అనేవిషయం ఆర్డినెన్సులో స్పష్టంగా లేదు...భూస్వాముల భూములను పాలికిగాని, కోతపద్ధతిపైన సాగుచేస్తున్న కౌలుదార్లు యీ ఆర్డినెన్సుక్రిందకు వస్తారో లేదో స్పష్టంగా లేదు... కౌలుబకాయీలు చెల్లింపు నెల గడువును పెంచాల్సిన అవుసరంవుంది. లోగడ తొలగించబడిన కౌలుదార్లను ప్రథమ ప్రాణాలిక కాలంనుంచీ పునరుద్ధరించాల..."
(విశాలాంధ్రనుండి)

★

#### ప్రజాసోషలిస్టు పార్టీ

"ఈ ఆర్డినెన్సు, కౌలుదార్ల రక్షణ [illegible] వున్నట్టు [illegible] సన్మతి రక్షణలు భూస్వామికివ్వ [illegible] కౌలుదారును [illegible] భూమినుండి పొగ [illegible] మాత్రమే [illegible]... భూస్వామికే ఈ ఆర్డినెన్సు వరప్రసాదం... కౌలుదార్లకు ఇది అన్వయింపచేయాలి... కౌలు బకాయీలు చెల్లించను వాయిదా లివ్వాలి. గరిష్ఠభూపరిమితినిర్ణయించి, దానికి పైబడి వున్న భూమిని భూస్వామి సొంతంగా వ్యవసాయం చేసుకుంటానన్నా కౌలుదారుని తొలగించడానికి అవకాశం ఉండకూడదు....."
(ఆంధ్రజనతనుండి)

★

#### అల్లూరు సత్యనారాయణరాజుగారు

"కౌలుదారుల రక్షణ ఆర్డినెన్సు [illegible] వుంది. దానిని [illegible] నిజమైన రక్షణ [illegible] అమలు జరపాలి."

---

### ఢిల్లీ ఒప్పందం

ఆంధ్ర తెలంగాణా [illegible] కేంద్ర ప్రభుత్వం మధ్య జరిగిన [illegible] సంప్రతింపులలో తెలంగాణా రక్షణల విషయం [illegible] రంగా [illegible] సాధారణ [illegible] భుత్వ [illegible] [illegible] తెలంగాణా [illegible] అధికారం [illegible] ప్రధాన [illegible] ప్రాంతీయసంఘము, దాని అధికాలుగూడారా [illegible] తెలంగాణాకు ప్రత్యేక కాంగ్రెసుసంఘం వుండపోవచ్చునని [illegible].

జారిపడి నడుము విరిగినందుకు బాధలేదుగాని

ప్రక్క మనిషిచూచి నవ్వినందుకు వగపు !

# అల్లావున్నాయిభారతకమ్యూనిస్టుల విచారవిమర్శలు

—o—

మనిషి జారిపడినప్పుడు తగిలే దెబ్బలకు బాధపడేదానికన్నా — పొరుగువారు తాను జారిపడడంచూచి నవ్వారని బాధపడతారు. అల్లావుంది కమ్యూనిస్టుల విచార విమర్శలు. స్టాలిన్ వ్యక్తిగత అహంకారంతో - రష్యాను అతి ఘోరంగా - హంతకులను, దారి దోపిడి గాండ్రను, నమ్మించి గొంతులు కోసేవారిని, విందులలో విషమిచ్చి చంపేవారిని, ఇతరుల భార్యల చెరిచేవారిని, ఆత్మస్తుతిపరాయణులను, ఒకటేమిటి, మనిషిలోనున్న నీచ, క్రౌర్య విజృంభణకు స్టాలిన్ ప్రతిబింబమని కృష్‌శ్చేవ్ 45 వేల మాటల డాక్యుమెంటులో - తిట్టిన తిట్టు తిట్టకుండా, చేసినపదం చెయ్యకుండా నిందించాడు. ఫిబ్రవరి 24, 25 తారీకులలో మాస్కోలో జరిగిన రహస్య కమ్యూనిస్టుపార్టీ నాయకుల సమావేశంలో ఇది బయట పెట్టాడు కామ్రేడ్ కృష్‌శ్చేవ్. అందులో తనను స్టాలిన్ ఎంత చవకగా, నీచంగా చూచేవాడో కూడా చెప్పుకున్నాడు. "ఓయ్, గోపెక్ డాన్సు చెయ్యవోయ్" అని విదేశస్థులముందు అడిగాడనికూడా చెప్పుకున్నాడు కృష్‌శ్చేవ్.

యీరిపోర్టు రష్యన్ పరిపాలకులు ఇతర దేశ కమ్యూనిస్టులకు సరఫరాచేయకముందే - అమెరికన్ రక్షణశాఖవారికందింది. లక్షలాది

## వ్రాయాలనే వ్రాస్తున్నా

★★ క్రిటిక్ ★★

కాపీలు తీసి - దానిని ప్రపంచమంతా పంచిపెట్టారు. అన్ని పత్రికలలోనూ కొంచెమో గొప్పో స్టాలిన్‌పై కృష్‌శ్చేవ్ చేసిన నిందలు వరుసగావచ్చేస్తున్నాయి. ఆ రిపోర్టును చదివిన వారికి, అదో కలయో లేక నరలోకంలో అట్లాంటి ఘటనలు జరిగాయేమో ననిపించింది. కాశీమజిలీ కథలు, అరేబియన్ నైట్సు, రాబిన్‌సన్ కూసో, ఏ కథనూ స్టాలిన్‌తో పోల్చలేమేమో! జంగిస్ ఖాన్, హిట్లరు, ముసోలిని, ఫ్రాంకో, ఎవ్వరూ మన కామ్రేడ్ స్టాలిన్‌తో సాటిరాలేరుకూడా కారు. కృష్‌శ్చేవ్ రిపోర్టు ప్రకారం ఆయనకాయనే ఒక మృత్యు ప్రతిబింబం.

ఆ రిపోర్టులోని విషయాలు ఒక్కటీ అబద్ధంకాదు సరిగదా, అది పూర్తిరిపోర్టుకాదు. అమెరికా రక్షణశాఖ దానిని ప్రకటించడం, రష్యాకమ్యూనిస్టులు దానిని ఖండించక పోవడంతో పరిస్థితింతా అసహ్యమయి పోయింది. అదేదో అమెరికా ప్రచారం అన్నమని పాటు కమ్యూనిస్టులు కాస్త బుకాయించినా, పెద్దవారనుకొన్నరకం కందంలో తేలుకుట్టిన దొంగలలా ఒకరి ముఖం ఒకరు చూచుకొన్నారు.

"ఎంత వెంగళప్పలమయ్యాము కామ్రేడ్! ముప్పది ఐదుసంవత్సరాలు మనం ఎవరినయితే దేవుడనుకున్నామో — అతడు కుదకు—రాక్షసుడా?" అని విస్తుపోయి నోరుతెరచుకొని ప్రక్క కామ్రేడ్సుతో అనివుంటారు. గ్రామాలలో, అదికూడా ఇప్పుడంతగా సాగటంలేదు లెండి, బాగా వెనుక పడిన గ్రామాలలో అప్పుడప్పుడూ ఒక పెద్ది వస్తుంటుంది. ఏదో ఒక వేషంతో — దైవసంభూతుడుగా ఒక మనిషి ప్రవర్తించేవాడు. విభూతిపూసుకొనో, వీలయితే బట్టవదలి — పెండిపెంటలోనో ఒక చెట్టుక్రింద కూర్చొనేవాడు. యిక ఆ ప్రక్క గ్రామాల జనం తమసర్వబాధలూ ఆయనదర్శనంతో విముక్తయినట్లు — ఆయన చుట్టూ విరగబడి మూగేవారు. పండ్లు ఫలాలే కాకుండా, దక్షిణలు, కానుకలుఇస్తుండేవారు. అంతా ప్రోగుచేసుకొని ఒక నాటి

—తరువాయి 9వ పేజీలో



9 తేది పామూరులో జరిగిన నెల్లూరుజిల్లా రైతుసమ్మేళనం మహాసభలో వుపన్యసిస్తున్న వ్యవసాయమంత్రి శ్రీ కండుల ఓబులరెడ్డిగారు. ఆచార్య రంగాగారినిగూడా చిత్రంలో చూడవచ్చు.



స్టాలిన్ పరిత్యాగం ఫలితంగా, సోవియట్ సిద్ధాంతము, చరిత్ర తిరుగా పునర్లిఖితమౌతున్నది. ఈలోగా, రష్యన్ స్కూళ్ళు పిల్లలు, చరిత్రకు సంబంధించిన పరీక్షలకు కూర్చోక పోయినా సన్నాహపడుతున్నారు. ప్రశ్నలకు జవాబులు ఏమివ్రాయాలనో ఎవరికి తెలుసు?

# విజ్ఞాన కిరణాలు :::

● బాధవిషయం మరచిపోయేట్లుచేసే ఔషధం

● 9 వేల మంది ఇంజనీర్ల పనినిచేసే లెక్కలయంత్రం

● రెక్కలులేకుండా ఎగిరే విమానం

## బాధవిషయం మరచిపోయేటట్లు చేయుగల నూతన ఔషధం

శస్త్రచికిత్స జరిపేటప్పుడుగాని, పన్ను పీకేటప్పుడుగాని కలిగే బాధ విషయం ఏమీ జ్ఞాపకం వుండకుండా చేసే ఔషధం ఒకటి అమెరికాలో తయారు చేయబడింది. దొల్‌ట్రాన్ అని దాన్ని పిలుస్తున్నారు.

ఇది నొప్పిలేకుండా చేసేదనిప్ప (లోకల్ ఎనీస్తెటిక్) రోగులను నిద్రపుచ్చే మామూలు మత్తుమందుల వంటిదికాదు. ఈ మందుకు సంబంధించిన విచిత్ర విషయాలలో ఒకటి ఏమిటంటే, దీనిని వాడినప్పుడు, ఆ తరువాత ఏమి జరిగిందో రోగికి గుర్తుండదు. ముఖ్యంగా పంటి జబ్బుల వాళ్లకి ఈ ఔషధం వాడిచూడబడింది. రోచెస్టర్‌లోని (మిన్నెసోటా) మేయో క్లినిక్‌కు చెందిన డాక్టర్ జాన్. ఎస్. లండీ ఈ పరీక్షలు జరిపి చూచారు.

డాక్టర్ లండీ ఇలా తెలియజేశారు. "పళ్లు పీకినప్పుడు, పళ్లు తొలిచినప్పుడు రోగులకు బాధ అనిపించదమే లేదు. అసలు ఏమిజరిగిందో ఆ తరువాత వారికి జ్ఞాపకమే వుండడంలేదు. అయినప్పటికీ, వారు జాగ్రదావస్థలోనే వుంటున్నారు. నోరు తెరవమంటే తెరవడం, వగైరా పనులన్నీ చెప్పినట్లు చేస్తున్నారు. ప్రసవవేదనలు లేకుండా చేయుడానికి, అసలు ఆ బాధ మాటే జ్ఞాపకంలేకుండా చేయుడానికి కేన్సర్ వ్యాధిగ్రస్థులు పడే తీవ్రమైన బాధను తొలగించడానికి ఇది ఉపయోగపడవచ్చు"నని డాక్టర్ లండీ అన్నారు.

• • •

## 9,000 మంది ఇంజనీర్ల పనిచేసే లెక్కల యంత్రం

9,000 మంది ఇంజనీరులు ఏపాటి లెక్కలు తయారుచేయుగలరో ఆపాటిలెక్కలు తయారు

—తరువాయి 9వ పేజీలో



## సవరణలు

## "రక్తాస్రువులు"

## రాజకీయ బాధితుల సంఘం

## కాంగ్రెసు నిర్మాణ కార్యకర్తల సభ

## పార్లమెంటు సభ్యత్వం

# నెల్లూరు నలుచెఱగుల్లో

విమర్శకుడు

## ఎకరాకు పదిపుట్లుమక్కా?

## నెల్లూరు వైస్‌ఛేర్మెన్ ఎన్నిక

24-7-56 తేదీ సా. 5-30 నిం.

## పంచాయితీ ఎన్నికలు

మినగల్లు

## మునిసిపాలిటీ వారికి

## దాసరిపల్లి హత్యకేసు త్రోసివేత

6-3-56 తేది రాత్రి కనిగిరితాలూకా దాసరిపల్లి గ్రామంలో ...

## వి. సి. సన్మాన సభ

## ఆంధ్రబ్యాంకు ఏజంటు శ్రీ రమణయ్యగారు

## ఓబులరెడ్డిగారి రాక వాయిదా

రాపూరు తాలూకా సైదాపురములో ఆగష్టు 5 తేదీ జరుపబడి వుండిన జిల్లా ...

## నెల్లూరు బిషప్

## భార్యాబిడ్డల హత్యావియోగం

## శ్రీ మదాంధ్ర పద్మపురాణం ప్రకాశన సభ

## బజారు ధరలు

| | | | |
|---|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1.కి ||లు | | 300-0-0 |
| జి. బి. కె. 24 | | ,, | 310-0-0 |
| కేసరి | | ,, | 205-0-0 |
| రాగులు | | ,, | 280-0-0 |
| జొన్నలు | | ,, | 380-0-0 |
| మొ॥ బియ్యం | 69 | శేర్లకట్ట | 39-0-0 |
| కేసరిబియ్యం | 70 | ,, | 33-0-0 |
| నల్లపెసలు | | ,, | 24-0-0 |

## నీటి మట్టం

| | | |
|---|---|---|
| నెల్లూరుచెరువు | 13.5 | అడుగులు |
| కనిగిరి రిజర్వాయర్ | 17.6 | ,, |
| సర్వేపల్లిచెరువు | 6.3 | ,, |
| నెల్లూరు ఆనకట్ట మట్టానికి తక్కువ | 4.3 | ,, |
| సంగం ఆనకట్ట మట్టానికి తక్కువ | 1.8 | ,, |

## వర్షం

నెల్లూరులో 19 తేది అరఅంగుళం వర్షం కురిసింది.

## కస్తూరిదేవి పారిశ్రామిక విద్యాలయం

గత సం॥ హాస్టలుకు రు 2500 లు నష్టం భరించాము.

గత సం॥ జీతాల క్రింద రు 8 వేలు నష్టం భరించాము.

## పారంగధర నాటకం డబ్బు పది వేలు

## హాస్టలు బిల్డింగు

విరాళం రు 25 లు.

—పొణకా కనకమ్మ
అధ్యక్షురాలు.

## ఇప్పుడు హాస్టలులో 25 మంది

కష్టములు

# లఘు విమర్శలు

ఆచార్య కృపలానీ - శ్రీమతి సుచేత


# మంచి అదను

వర్షము పడినది - ఎరువులవేసి వాడుటకు యిదే మంచి అదును. రైతులు విరివిగా తీసుకొని పోతున్నారు. స్టాకు తక్కువగా వున్నది. కావలసినవారు త్వరపడవలెను.

గమనిక:- యీ క్రింది గ్రామాలలో యీ దిగువ పేరుగలవారు యేజంట్లుగా వున్నారు.

గూడూరు:- శ్రీ డి. రమణయ్యశెట్టి
కోట ,, శ్రీ పాక్యాల బాలసుబ్రహ్మణ్యం
బుచ్చిరెడ్డిపాళెం:- శ్రీ దొడ్ల రామకృష్ణారెడ్డి

## ఆంధ్ర కెమికల్ ఫెర్టిలైజర్ కంపెనీ

నవాబుపేట : : నెల్లూరు

## ఇలవేలుపు

(5 పేజీకొరవ)

ఒప్పించుకొంటే నైనా వెళ్లుతాడు. ఇంతలో తండ్రి ఆజ్ఞపై శారద శేఖర్ తండ్రిని వివాహమాడుతుంది. అయితే తనభర్త శేఖర్ తండ్రి అనే విషయం ఆమెకు తెలియదనుకోండి. విమాన ప్రమాదంలో మరణించాడనుకున్న శేఖర్ మరక్షితంగా తిరిగివస్తాడు. శారదవృత్తాంతం తెలిసి, భగ్నహృదయుడై, చెరుమాగ్గాన పడతాడు. తను ప్రేమించి, తన హృదయంలో కొంత చోటేర్పరచుకొన్న శేఖర్ తనకుమారుడని తెలిసి మాటల చెలరేగిన మానసిక సంఘర్షణను, ఆ వేదనను అణచుకొని, హిందూ సాధ్విగా తనకర్తవ్య నిర్వహణను పూనుకొని, శేఖరుకు అతని మేనమామ కుమార్తె లీలతో వివాహం చేసి, వారి కుటుంబాన్ని స్వర్గతుల్యం గావించి, తాను దివి చేరుకుంటుంది. ఆమే ఇలవేలుపు.

ప్రధానమైన యీ కథలో ఒక పిట్టకథ నడిచింది. తనతల్లి తనతండ్రిని పెడుతున్న బాధలను సహించలేక గణపతి నాటకాలు వేసి, ఆమెకు బుద్ధిచెప్పిన కథ యిది. చిత్రానికి వినోదాన్ని కూర్చిన, చిత్రవిజయానికి తోడ్పడిన అంశంయిదే.

పై కథలో మంచి చిత్రాన్నే అందించాడు దర్శకుడు యోగానంద్. ప్రధానకథను రెండుభాగాలుగా విభజింపవచ్చును. శారద-శేఖరుల పరిచయం ప్రేమగా పరిణమించే వరకు ప్రథమఘట్టం; శారద శేఖర్ తండ్రిని వివాహం చేసుకున్న తర్వాతది రెండవఘట్టం. కథ మొదటిఘట్టంనుండి రెండవ ఘట్టానికి సాఫీగా నడువలేదు; ఒక పెద్దగంతు వేసింది. ఇవి రెండూ రెండు ప్రత్యేక భాగాలుగా కనుపిస్తున్నవిగానీ, ఏకంగా నడచినట్లు ప్రేక్షకుడు భావించడు. మొదటిఘట్టంనుండి రెండవఘట్టానికి జరిగిన మార్పును ప్రేక్షకుడు పూహించడు. అందువల్ల ఆ మార్పుకు అతనిహృదయం సమ్మతించదు. ఎంతో గుండెబరువుతో ఆ రెండవదశను చూడగలుగుతాడు; చివరనైనా రిలీఫ్ దొరకుతుందో లేదో చెప్పలేము.

చలిపి చేష్టలతో కూడిన పాత్రలకు అలవాటుపడ్డ అంజలీదేవి, ఎంతో గంభీరత, స్థితప్రజ్ఞత ప్రదర్శింపవలసిన శారదపాత్రను ప్రజ్ఞాపూర్వకంగా, అత్యద్భుతంగా నిర్వహించి, ప్రేక్షకులకు ఆశ్చర్యాన్ని కల్గించింది. దేవదాసులో పావిత్రివలె, ఇలవేలుపులో అంజలి మహోన్నతస్థాయినందుకున్నది. ఈ పాత్రను యింత విజయవంతంగా నిర్వహించినందుకు అంజలి ప్రత్యేకంగా అభినందనీయురాలు.

అట్లానే ఆ గ్రామ అధిపతి 'నాన్నగారి' పాత్రకూడా. ఎప్పుడూ విలన్‌గానటించే ఆర్. నాగేశ్వరరావు, శాంతిస్వరూపుడుగా, సాధువుగా బ్రహ్మాండంగా నేచేశాడు. కథలో ఆకస్మాత్తుగా జరిగిన మార్పువలె, అంజలి — ఆర్. నాగేశ్వరరావు పాత్రలనిర్వహణము కూడా పెద్దమార్పే!

హీరో ఏ. నాగేశ్వరరావు తన పాత్రను ప్రతిభాపూర్వకంగనే నిర్వహించాడు. కాని తన మునుపటిచిత్రాలలోని ఛాయలు, యింకులోనూ పడకుండా పూర్తి ప్రోత్సాహం కనుపించలేదు. ముఖ్యంగా త్రాగుడు ఘట్టాలలో దేవదాసుదృశ్యాలు మనం కాంచగలుగుతాము. అదిగాక, త్రాగి జగ్గిపుల్లనోట్లో పెట్టుకొని సిగరెట్‌తో కాల్చే సంఘటనలోకూడా సహ్యతలేదు. గృహలక్ష్మి చిత్రంలోనే ప్రేక్షకులు దీనిని చూడగలుగుతారు. దర్శకుడు కొంత శ్రద్ధవహించివుంటే, యీ లోపాలు లేకుండా చేసివుండవచ్చు.

రేలంగి తన సహజ హాస్యంతో చిత్రానికి విజయం చేకూర్చాడు. రేలంగి భార్యగా వేసిన కృష్ణకుమారి, యితరులు నటించిన అన్ని చిత్రాలకంటే బాగా నటించింది. తెరకగా జమునకూడా తనపాత్రను న్యాయాన్నే చేకూర్చింది.

సంగీతం బాగున్నది. ఆశ్రమవాతావరణం సహజంగాలేదు. అయితే ఆరోగ్యసూత్రాలు, రోగనివారణ చర్యలు, ప్రకృతిచికిత్స విలువ మున్నగునవి ప్రబోధ ప్రద విలువనుగలిగి, వుపయుక్తంగావున్నవి.

ముక్తవికి చిత్రం నటిలోపాటు, వినోదాన్ని కల్గిస్తూ, హృద్యమైన సంగీతంతో ఆకర్షణీయంగా వుంది. లక్ష్మీప్రొడక్షన్స వారికృషి, యోగానంద్ ప్రయత్నం విజయవంతమైనవి.

---


### మిద్దెయిల్లు విక్రయము

నెల్లూరు తిప్పరాజువారివీధిలో రాజవీధికి తర్పణమున పడమటి శ్రేణిలో 20/17 నుగ్గి పలు నెంబరు గల 20 అంకణముల బాగాలో 15 అంకణముల కట్టుబడిగల మిద్దెయిల్లు విక్రయింపబడును. వలయువారు యీ క్రింది ఆడ్రసువారితో సంప్రదించవచ్చును.

—వి. వెంకటరంగారెడ్డి,
198, నాగతోట పోస్టాఫీసుబిల్డింగు,
రోజుహాలుయెదుట - నెల్లూరు.


---

### నెల్లూరు జిల్లాజడ్జి కోర్టులో

S. C. 112 of 46. E. P. 13 of 56.

(1) షేక బడేసాహేబు (2) పఠాన్ ఖాదర్ వల్లీసాహేబు (3) పఠాన్ మొహిద్దీన్ ఖాన్ (4) పఠాన్ మస్తాన్ ఖాన్ (Died)—వాదులు.
(4) [illegible] రామారావువగైరా—ప్రతివాదులు

యీ నెంబరు దావాల తా॥ యిందుక్రింద సమాదైన మిద్దెయిల్లు, కాళీస్థలము పైకోర్టువారివలన 3-9-1956 తేది సా॥ 4 గంటలకు నెల్లూరు జిల్లాకోర్టు సెంట్రల్ నాజరుగారి ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

ఆస్తివివరం:- కోవూరు తా॥ బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీబోర్డులో చేరిన కొత్త కాలిపాలెంలో వార్డు నెం 6 డోర్ నెం 117 గల మిద్దెయిల్లు సుమారు 3 అంకణములు, మిద్దె వసారా 2 అంకణములు, కుల్లు:- 5 అంకణములు గల మిద్దె. యిందుకు సంబంధించిన కాళీస్థలము వగైరాలు.

1-వ వాది 25-11-41 తేదిన అల్లూరు బలరామిరెడ్డి పేర వ్రాయించి యిచ్చివుండు రూ. 300/- లు అరుమానముకున్న, 1-వ వాది 30-9-45 తేదిన నెల్లూరు జిల్లాకోర్టు వారికి రూ. 1000/- లకు వ్రాయించి యిచ్చివుండు జామీను పత్రమున్న లీజుడ్ సర్వారు పాట రూ. 1000-0-0 లు.

—చివుకుల మాలకొండయ్య,
ప్రతివాదుల అడ్వకేటు.

### నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. 618 of 54 E. P. 424 of 55.

సోమరాజుపల్లి రాఘవులు నాయుడు వగైరా —వాదులు.
మద్దెల కృష్ణయ్య వగైరా —ప్రతివాదులు.

యీ నెంబరున ఇందుక్రింద వుదహరించిన వి. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని 6-8-1956 తేదిన నెల్లూరు జిల్లాకోర్టువద్ద బహిరంగమైన వేలము వేయబడును.

వి. షెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా నెల్లూరు తా॥ గోమరి గ్రామములో ప్రతివాదులకు హక్కు అనుభవముగల నెం 35 రు పట్టా సర్వే 368/2(ఇ) మాగాణి యం 1-17 సెంట్లలో యం 0-54 సెం నెం 85 రు పట్టా సర్వే 369/2 మాగాణి యం 2-93 సెంట్లలో యం 0-6 సెం. కుల్లు: యం 0-60 సెం. పాట్టారుపాట రూ. 1000/.

—యస్. యస్. కృష్ణమూర్తి,
వాదుల అడ్వకేట్.

### ప్రొద్దుటూరు డి॥ ము॥ కోర్టులో

S. C. No. 151 of 1956.

కొప్పురపు కృష్ణమూర్తి —వాది.
మేడా తిరుపేలయ్యశెట్టి —ప్రతివాది.

వాది ప్రతివాదిపయిన ప్రోనోటును బట్టి రూ. 170/- లకు దాఖలు చేసిన పై దావాకు 8-8-56 తేదిన పగలు 11 గం॥కు ప్రతివాది పై కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలయును.

—టి. శ్రీరాములుశెట్టి - వాదివకీలు.




Edited Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St. Nellore